# తాయిలాల రాజకీయం చేయం ...
# తలెత్తుకుని ఎదిగే అవకాశాలు కల్పిస్తాం

## లోక్‌సత్తా పార్టీ జనం మేనిఫెస్టో

### ప్రగతి కోసం లోక్‌సత్తా 12 సూత్రాలు

రాష్ట్రంలో ఎన్నికలు ఒక సంక్లిష్టమైన ప్రత్యేక పరిస్థితులలో జరుగుతున్నాయి. ప్రాంతానికో నినాదంతో చిచ్చుపెట్టి రాష్ట్ర విభజన సమస్యకు అర్థవంతమైన పరిష్కారానికి బదులు స్వప్రయోజనం కోసం పార్టీలు ఓట్ల రాజకీయం చేశాయి. పార్టీల వికృత నాటకాలు, ఇప్పుడు ఆయారాం, గయారాంల చుట్టూ ఎన్నికల పబ్బం గడుపుకోడానికి పార్టీలు, నాయకులు నడుస్తున్న తీరు జుగుప్స కలిగిస్తున్నది.

ఒక్క లోక్‌సత్తా పార్టీ మాత్రమే ఈ చిచ్చు పెట్టే వికృత రాజకీయానికి దూరంగా వుంది. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం కృషి చేసింది. విభజన అనివార్యం అయిన నేపథ్యంలో అన్ని ప్రాంతాల తెలుగు ప్రజలు విజేతలుగా వుండే ఏర్పాట్ల కోసం శ్రమించి కొన్ని ఫలితాలను సాధించింది. తెలుగు ప్రజల ఆర్థిక భవిష్యత్తుకి గట్టి పునాది వేసింది. ఇప్పుడు రెండు రాష్ట్రాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో తన విధానాలను ప్రకటిస్తున్నది.

ఎన్నికలు పార్టీల కోసం, వాటి అభ్యర్థుల కోసం కాదు. ఎన్నికలు ప్రజల కోసం. మన పన్నుల డబ్బు, మన ఓటుతో ఇచ్చే అధికారం, మన కుటుంబాల కోసం మనం నివసించే గ్రామాలు/పట్టణాల కోసం, మన పిల్లలకు ఎదిగే అవకాశాల కోసం అందుకు తగ్గ ఆర్థికాభివృద్ధి కోసం ఎలా వినియోగం కావాలో ప్రజలు తేల్చుకోవడం కోసం ఎన్నికలు. అందుకు పార్టీల మేనిఫెస్టోలు ప్రాతిపదిక కావాలి.

రాష్ట్రంలో వికృత రాజకీయం నడిపిన పార్టీలకు ఇప్పుడు మేనిఫెస్టోలు ఒక ఎన్నికల తంతు మాత్రమే. తాత్కాలిక ప్రలోభాలు, తాయిలాలు, అనుచిత ఉచితాలు, కుల, మత, ప్రాంతీయ భావోద్రేకాల మీదే ఆధారపడుతున్నాయి. విధానాలు లేని రాజకీయం వల్లే ఆ పార్టీలు ఎలాంటి మార్పునీ సాధించలేకపోతున్నాయి. ఈ పార్టీలకు మార్పు తెచ్చే యోచన, శక్తి, సమర్థత ఏ కోశానా లేదని గతచరిత్ర రుజువు చేస్తున్నది.

అలాంటి మార్పు లోక్‌సత్తా పార్టీతోనే సాధ్యం. అది ఓట్ల కోసం ప్రలోభ రాజకీయం చెయ్యదు. విధానాల ప్రాతిపదికనే రాజకీయం చేస్తుంది. అందుకు నిదర్శనం ఈ జనం మేనిఫెస్టో.

## 1 అవినీతిపై ఉక్కుపాదం

- ✓ అవినీతి నాయకులను జైల్లో వేస్తాం. వారి ఆస్తులను జప్తు చేస్తాం. కబ్జాదారుల్ని కటకటాల పాలు చేస్తాం. మాఫియాల రాజ్యాన్ని అంతం చేస్తాం. వీటి కోసం రాష్ట్రంలో బలమైన లోకాయుక్త, ప్రతి జిల్లాకి అంబుడ్స్‌మెన్, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తాం.
- ✓ అవినీతిపరుల మొత్తం ఆస్తుల్ని జప్తు చేస్తాం. వాటిని ప్రజల కోసం ఉపయోగిస్తాం.
- ✓ ప్రభుత్వ కాంట్రాక్టులలో జరిగే అవినీతిని అరికట్టటానికి. ఫాల్స్ క్లెయిమ్స్ చట్టం తెస్తాం. అవినీతిని బైటపెట్టేవారిని రక్షించేందుకు విజిల్ బ్లోయర్స్ చట్టం తెస్తాం.
- ✓ సంక్షేమ పథకాలలో అవినీతిని అరికట్టి ఆ సొమ్ముతో అర్హులైన లబ్ధిదారులకు అదనపు ప్రయోజనాలు కల్పిస్తాం.

హక్కుగా పౌరసేవలు

- ✓ సమాచార హక్కుని పటిష్టంగా అమలు చేస్తాం.
- ✓ ప్రభుత్వ సేవలు సకాలంలో హక్కుగా పొందేలా సిటిజన్ ఛార్టర్లు కచ్చితంగా అమలు చేస్తాం. సేవలు ఆలస్యమైతే రోజుకి రూ. 250/-లు నష్టపరిహారం చెల్లిస్తాం.

## 2. మూడేళ్ళలో గ్రామాలు, పట్టణాల్లో సకల సదుపాయాలు

- ✓ ప్రతి మనిషికి సంవత్సరానికి రూ. 1000/- ల చొప్పున నేరుగా గ్రామాలు, మునిసిపల్ వార్డులకు నిధులు రాష్ట్ర బడ్జెట్ నుంచే కేటాయించి, మూడేళ్ళలో గ్రామాలు, పట్టణాలలో సకల సౌకర్యాలు కల్పిస్తాం
- ✓ ప్రతి 5000 జనాభా ఉన్న పంచాయితీ లేదా క్లస్టర్‌కి...
  - ✓ మినరల్ వాటర్ ప్లాంట్ – ప్రతి ఒక్కరికి మంచినీరు.
  - ✓ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, మెరుగైన పారిశుద్ధ్యం.

- ✓ ఒక మోడ్రన్ డిజిటల్ స్కూల్.
- ✓ అన్ని ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించే మినీ పిహెచ్‌సి.
- ✓ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అగ్రి క్లినిక్

✓ ప్రతి చిన్న పనికి రాష్ట్ర రాజధానికి వెళ్లే అవసరం లేకుండా, **ప్రతి జిల్లాకి జిల్లా ప్రభుత్వం**

✓ వార్డు కమిటీల ఆధ్వర్యంలో, కాలనీ సంక్షేమ సంఘాల భాగస్వామ్యంతో : పారిశుద్ధ్యం, రోడ్ల నిర్వహణ, రిపేర్లు, స్కూళ్లు, ఆసుపత్రుల పనితీరుపై అజమాయిషీ తదితర బాధ్యతల్ని కాలనీ సంక్షేమ సంఘాల భాగస్వామ్యం ఉండే వార్డు కమిటీలకు అప్పగిస్తాం

## 3. ఆరోగ్యం

✓ ప్రతి కుటుంబానికి హెల్త్ కార్డుతో ఉచిత వైద్యం

✓ ఈ హెల్త్ కార్డుతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎక్కడైనా, నచ్చిన డాక్టర్ వద్ద రోజువారీ జబ్బులన్నింటికి (జలుబు, జ్వరం, మలేరియా, విరోచనాలు, మొ॥.) మీ సొమ్ము పైసా ఖర్చు లేకుండా ఉచిత వైద్యం, ఉచిత పరీక్షలు, ఉచిత మందులు అందిస్తాం.

✓ ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలు మెరుగుపరుస్తాం. వైద్యులు, సిబ్బంది అందించే సేవలను బట్టి వారికి ప్రోత్సాహకాలతో కూడిన జీతభత్యాలు ఇచ్చే పద్ధతిని తీసుకొస్తాం.

✓ ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం ఒక ప్రత్యేక ఆసుపత్రిని ఏర్పాటు చేస్తాం.

## 4. తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్య

✓ ప్రతి విద్యార్థికి కంప్యూటర్, ఇంగ్లీష్‌లతో కూడిన నాణ్యమైన విద్య గ్యారంటీగా అందిస్తాం.

✓ ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రైవేటు స్కూళ్లలో (వోచర్ స్కూళ్లు) పేదలకు ఉచితంగా, మధ్యతరగతికి 50శాతం దాకా ఫీజుల రాయితీతో మంచి విద్య అందిస్తాం.

✓ మంచి ఫలితాలు సాధించే ఉపాధ్యాయులకు భారీ నగదు ప్రోత్సాహకాలు ఇస్తాం.

## 5. మద్యం పీడను వదిలిస్తాం, మహిళలకు భద్రత కల్పిస్తాం

✓ గ్రామాలలో వైన్ షాపులు మూసివేస్తాం. బెల్టుషాపులను నిషేధించి పూర్తిగా తొలగిస్తాం. బెల్టు షాపులను మూసివేయించే అధికారం పంచాయతీలు, స్థానిక మహిళాబృందాలకు అప్పగిస్తాం

✓ ప్రయివేటు మద్యం వ్యాపారం బంద్ చేస్తాం. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం దుకాణాలు. వీటిని సైతం పట్టణాలు, మండల కేంద్రాలకే పరిమితం చేస్తాం.

✓ మద్యం మాఫియాను ఉక్కుపాదంతో అణచివేస్తాం.

✓ రోడ్లమీద తాగడం అరికడతాం. సిట్టింగ్ రూమ్‌లు, పర్మిట్‌రూమ్‌లను మూసివేస్తాం.

✓ మద్యానికి బానిసలు అయిన వారికి ఆ అలవాటు మాన్పించేందుకు ప్రభుత్వ ఖర్చుతో డి-ఎడిక్షన్ సేవలు అందిస్తాం.

✓ మద్యం కారణంగా భర్తని కోల్పోయిన వారికి నెలకి రూ. 2000/-ల పింఛను, తండ్రిని కోల్పోయిన పిల్లలకు గురుకుల పాఠశాలల్లో విద్య అందించే "ప్రత్యేక భరోసా పథకం" అమలు చేస్తాం.

✓ సీసీ కెమెరాల ద్వారా నగరాలు, పట్టణాలలోని బహిరంగ ప్రదేశాలలో పటిష్ట నిఘా

✓ మహిళలపై అత్యాచారాలు, వేధింపులు అరికట్టడానికి ప్రతివార్డులో, కాలనీలలో "కమ్యూనిటీ పోలీసింగ్ వ్యవస్థ"ను ఏర్పాటు చేస్తాం.

✓ మహిళలపై నేరాలకు పాల్పడిన వారి ఆట కట్టించటానికి పోలీసు వ్యవస్థలో సంస్కరణలు అమలు చేస్తాం. నేరగాళ్ళను వెంటనే, కఠినంగా శిక్షించేందుకు స్థానిక కోర్టులు ఏర్పాటు చేస్తాం.

### మహిళల అభివృద్ధికి

✓ డ్వాక్రా మహిళలకు అధిక ఆదాయం కోసం వృత్తి నైపుణ్యాలలో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తాం.

✓ ప్రసూతికి ఆర్థిక సహాయం.

## 6. యువత కోసం ...

50 వేల కోట్ల రాజకీయ అవినీతిని ఆపుతాం.. యువతకి లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం.

మన రాష్ట్రంలో సంవత్సరానికి సుమారు 50 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వీటిలో 20 శాతం అవినీతి జరుగు తుందని అనుకున్నా సంవత్సరానికి 10 వేల కోట్ల అవినీతి జరుగుతుంది. అంటే ఐదేళ్లలో 50 వేల కోట్ల రూపాయల్ని రాజకీయ నాయకులు మింగేస్తున్నారు. ఈ అవినీతిని ఆపుతాం... ఆ డబ్బుతో ...

- ✓ ప్రతి ఒక్కరికి కోరుకున్న చదువు, నైపుణ్యం, తగిన ఉద్యోగం, స్వయం ఉపాధి గ్యారంటీ చేస్తాం.
- ✓ రాజీవ్ యువకిరణాల పేరుతో దగాపడ్డ 20 లక్షల మంది యువతకి, ప్రత్యేక ఉపాధి నైపుణ్యాల శిక్షణ; శిక్షణ కాలంలో నెలకి రెండు వేల రూపాయల స్టైఫండ్.
- ✓ "గ్రామం కోసం యువత" పథకం ద్వారా గ్రామానికి పదిమందికి నెలకు రూ. 5000/–ల గౌరవ వేతనంతో ఉద్యోగం.
- ✓ ఉద్యోగం లేదా ఉపాధి కచ్చితంగా అందించే విధంగా ఐటిఐ, పాలిటెక్నిక్‌లను పరిశ్రమలతో అనుసంధానిస్తాం.
- ✓ ఇంజనీరింగ్, వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులందరికీ ఉద్యోగావకాశాలు పెరిగేందుకు స్పోకెన్ ఇంగ్లీష్, Soft Skills లో అధునాతన శిక్షణ.

## 7. సీనియర్ సిటిజన్స్ కోసం...

- ✓ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు సామాజిక తనిఖీలలో సిటిజన్స్ సేవలకు ప్రాధాన్యత.
- ✓ విద్య, ఆరోగ్య, వ్యవసాయరంగాలలో పెద్దల సేవలను వినియోగించుకోవటానికి తగిన ఏర్పాట్లు.
- ✓ ఆర్టీసీ బస్సుల్లో ప్రత్యేక క్యాట్‌కార్డు ద్వారా 25% రాయితీ.
- ✓ ఆరోగ్యసేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ.

## 8. మధ్యతరగతికి అండగా ..

మన దేశంలో మధ్య తరగతి ప్రజల అవసరాలను గుర్తించి వారి కోసం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించిన మొట్టమొదటి పార్టీ లోక్‌సత్తా.

- ✓ మధ్య తరగతి కోసం ప్రత్యేక గుర్తింపు కార్డు
- ✓ ప్రత్యేక ఆరోగ్య కార్డు. పెన్షన్ సౌకర్యం లేని వారి కోసం ప్రత్యేక పెన్షన్ స్కీమ్
- ✓ ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రయివేటు స్కూళ్ళలో (ఓచర్ స్కూల్స్) ఫీజుల్లో 50 శాతం దాకా రాయితీ.
- ✓ మధ్య తరగతి బీమా యోజన ద్వారా జీవితబీమా.
- ✓ సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు "సొంతిల్లు హౌసింగ్ కో–ఆపరేటివ్ స్కీమ్" ద్వారా సహాయం.'గ్ కో–ఆపరేటివ్ స్కీమ్" ద్వారా సహాయం. ఇల్లు లేని మధ్యతరగతి ప్రజలతో హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేసి అపార్ట్‌మెంట్‌లు కట్టుకునేందుకు ప్రభుత్వ స్థలాలు తక్కువ ధరకు ఇస్తాం.
- ✓ హౌసింగ్ లోన్ పై వడ్డీ రాయితీ ఇస్తాం.

## 9. అసంఘటిత కార్మికులకు జీవన భద్రత

**కోటి కుటుంబాల కోసం ప్రత్యేక వెల్‌ఫేర్ బోర్డులు**

✓ డ్రయివర్లు, తాపీపనివారు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్లు, మెకానిక్‌లు, ప్రయివేటు టీచర్లు, ప్రయివేటు ఆసుపత్రుల సిబ్బంది, సేల్స్ సిబ్బంది, చేతివృత్తులు, చిరు వ్యాపారులు ... ఇలా అసంఘటిత రంగంలోని వారందరికీ జీవనభద్రత కల్పిస్తాం.

వీరందరి కోసం ప్రత్యేక వెల్‌ఫేర్ బోర్డుల ఏర్పాటు

- ✓ పేరు నమోదు చేసుకోవడం, ప్రయోజనాలు పొందడం, సులభంగా సరళంగా వుండేలా ఏర్పాట్లు.
- ✓ పిల్లల చదువుకు ప్రతి విద్యార్థికీ సంవత్సరానికి రూ. 3,000/– నుండి 5,000/– చొప్పున ఫీజు కూపన్లు
- ✓ కుటుంబం అంతటికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఎక్కడైనా అన్ని జబ్బులకు ఉచిత మందులు, ఉచిత పరీక్షలు, ఉచిత వైద్యం.
- ✓ ఉచిత ప్రమాద బీమా, సహజ మరణం సంభవిస్తే కుటుంబానికి ఆర్థిక సహాయం.
- ✓ ప్రసూతికి ఆర్థిక సహాయం

- ✓ వృత్తికి అవసరమైన పెట్టుబడి కోసం వడ్డీ లేని రుణాలు
- ✓ సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు సహాయం చేసే "కార్మిక స్వగృహ కో-ఆపరేటివ్" స్కీమ్.
- ✓ 60 ఏళ్ళు పైబడినవారందరికీ 'నెలవారీ ఫించన్' ప్రత్యేక పెన్షన్ స్కీమ్.

## 10. లాభసాటిగా వ్యవసాయం

- ✓ రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు-
- ✓ రైతులు ఎక్కడైనా పంటను అమ్ముకునే స్వేచ్ఛ కల్పిస్తాం. వ్యవసాయ మార్కెట్ యార్డులను ప్రపంచ మార్కెట్లతో అనుసంధానిస్తాం.
- ✓ దళారులు, మధ్యవర్తుల్ని తొలగించి, FDI రిటైల్ చైన్స్ ద్వారా రైతులకు లాభసాటి ధరలు కల్పిస్తాం.
- ✓ అధిక దిగుబడులనిచ్చే జి.ఎమ్., బి.టి. వంగడాలపై వున్న ఆంక్షలను తొలగింపజేస్తాం.
- ✓ మన రాష్ట్ర రైతులకు లాభం కలిగేలా ఎగుమతి, దిగుమతి సుంకాలను విధింపజేస్తాం.
- ✓ వ్యవసాయ పనులకి కూడా ఉపయోగపడేలా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తాం.
- ✓ విత్తనాలు, ఎరువుల కోసం క్యూలో నిలబడే అవసరం లేకుండా, ఫోన్ చేస్తే మీ గ్రామానికే డెలివరీ అయ్యేలా చేస్తాం.
- ✓ మార్కెట్ యార్డులపై పూర్తి అధికారం రైతులకే అప్పగిస్తాం.
- ✓ పండ్లు, కూరగాయలకు స్టోరేజి సౌకర్యాలు కల్పిస్తాం. ఆగ్రో పరిశ్రమలు ప్రోత్సహిస్తాం.
- ✓ కౌలు రైతులు బ్యాంకు రుణాలు, సబ్సిడీలు, నష్టపరిహారాలు పొందేందుకు చట్టప్రకారం గ్యారంటీ ఇస్తాం.
- ✓ వరదలు, తుఫానులు వచ్చి పంట నష్టపోతే పంట నష్టపరిహారం తక్షణం చెల్లిస్తాం. ఆలస్యమైతే వడ్డీతో సహా చెల్లిస్తాం.
- ✓ వ్యవసాయానికి ఓల్టేజి హెచ్చు తగ్గులు లేని నాణ్యమైన కరెంటు తగినంతగా అందిస్తాం.

## 11. విద్యుత్

- ✓ రాబోయే మూడేళ్ళలో ప్రతి ఇంటికి, అన్ని పరిశ్రమలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తాం.
- ✓ రాబోయే ఐదు సంవత్సరాలలో విద్యుత్ ఛార్జీలు పెరగకుండా చర్యలు. విద్యుత్ ఉత్పత్తిని పెంచటం ద్వారా ఖర్చుల భారాన్ని నియంత్రించి, కరెంటు బిల్లులను దశలవారీగా తగ్గిస్తాం.
- ✓ విద్యుత్ సరఫరాలో వృధాను, అవినీతిని అరికడతాం.
- ✓ అక్రమంగా అనుమతులు, భూములు పొందిన విద్యుత్ ప్రాజెక్టులను రద్దు చేస్తాం.
- ✓ మన రాష్ట్రంలో వున్న విద్యుత్ ప్రాజెక్టులు ముందు మన రాష్ట్ర అవసరాలు తీర్చేలా చర్యలు తీసుకుంటాం.

## 12. పారిశ్రామికాభివృద్ధి

- ✓ సులభంగా, ఆలస్యం లేకుండా పరిశ్రమలకు అనుమతులు
- ✓ భూమి, ఇతర వనరుల కేటాయింపుల్లో పారదర్శకత తీసుకొస్తాం.
- ✓ పరిశ్రమలకి 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ఏర్పాటు చేస్తాం. పవర్ హాలీడేస్‌ను తొలగించడం ద్వారా చిన్న మధ్య తరహా పరిశ్రమల్ని కాపాడతాం. పరిశ్రమలకి ఎక్కడ నుంచి అయిన విద్యుత్ కొనుక్కునే స్వేచ్ఛను కల్పిస్తాం.

# లోక్‌సత్తా పార్టీ మానిఫెస్టో ప్రత్యేకతలు

1. అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు మూడింటికీ తగిన ప్రాధాన్యత
2. ఖజానాకు భారం కాకుండా, అభివృద్ధి ఆగిపోకుండా, నిజమైన సంక్షేమం కోసం, పేదరికాన్ని శాశ్వతంగా తొలగించడం కోసం పథకాల రూపకల్పన
3. తొలిసారిగా మధ్యతరగతి కోసం ప్రత్యేక పథకాలు ప్రకటించిన లోక్‌సత్తా
4. డ్రైవర్లు, తాపీపనివారు,కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, మెకానిక్కులు, సేల్స్ సిబ్బంది, ప్రైవేటు టీచర్లు, చిరు వ్యాపారులు, చేతివృత్తులవారు మొదలయిన వారి జీవితాలు పూర్తిగా మారిపోయేలా, జీవన భద్రత  కల్పించేలా పథకాలు
5. ప్రైవేటు మద్యం వ్యాపారం బంద్ చేయడం. పరిమితంగా పట్టణాల్లో మాత్రమే ప్రభుత్వమే వైన్ షాపులు నిర్వహించడం
6. మద్యం అలవాటు మాన్పించేందుకు డీఅడిక్షన్ సేవలు ఉచితంగా అందించడం
7. మద్యం వల్ల భర్తను కోల్పోయిన వారికి నెలకు రెండువేల రూపాయల పెన్షన్, పిల్లల చదువుకు సహాయం.
8. సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక శ్రద్ధ, వారు సమాజానికి భారంగా కాకుండా వరంగా భావిస్తున్న లోక్‌సత్తా. ఆర్టీసి బస్సుల్లో ప్రత్యేక క్యాట్ కార్డు ద్వారా 25% రాయితీ
9. నిరుద్యోగ యువతను గ్రామాభివృద్ధికి ఉపయోగించుకునేలా ప్రత్యేక కార్యక్రమం
10. మండల కేంద్రాలను పట్టణాలుగా, జిల్లా కేంద్రాలను నగరాలుగా అభివృద్ధి చేసి, పరిశ్రమలను ప్రోత్సహించి భారీగా ఉద్యోగాలు సృష్టించడం
11. యువతకు ఉపాధికి తోడ్పడేలా ఉన్నత విద్యను సంస్కరించడం
12. నిరుద్యోగ యువతకు నెలవారీ స్టయిఫండ్‌తో ఉపాధి నైపుణ్యాల శిక్షణ
13. ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రైవేటు స్కూళ్ళలో పేదలకు పూర్తిగా, మధ్యతరగతికి 50% ఫీజులతో మంచి చదువు. ప్రభుత్వ స్కూళ్ళను క్వాలిటీ మోడరన్ డిజిటల్ స్కూల్స్‌గా అభివృద్ధి చేయడం
14. రోజువారి జబ్బులనుండి దాదాపు అన్ని జబ్బులకు ఉచిత వైద్యం,ఉచిత పరీక్షలు, ఉచిత మందులు ఇచ్చేందుకు ఆరోగ్య కార్డు. ఇంగ్లాండ్ లోని నేషనల్ హెల్త్ సర్వీస్ తరహాలో ఏర్పాట్లు
15. విద్యుత్ చార్జీలను వచ్చే 5 ఏళ్ళు పెంచబోమనే హామీ, ఎఫ్.ఎస్.ఏ.ల భారం తగ్గించేందుకు ప్రయత్నం
16. అవినీతిని అరికట్టేందుకు ఒట్టిమాటలు కాకుండా, ఆచరణ సాధ్యమయిన పరిష్కారాలు
17. మూడేళ్ళలో గ్రామాలు,పట్టణాలు, నగరాల్లో సకల సదుపాయాలు కల్పించేందుకు సంవత్సరానికి మనిషికి వెయ్యి రూపాయల చొప్పున పంచాయితీలు, మున్సిపల్ వార్డులకు నేరుగా నిధులు
18. కాలనీ సంక్షేమ సంఘాలు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్లకు పాలనలో భాగస్వామ్యం
19. పరిశ్రమలను ప్రోత్సహించడం కోసం ప్రత్యేక శ్రద్ధ
20. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రిటైల్ రంగంలో ఎఫ్.డి.ఐ లను ప్రోత్సహించడం, జిఎం, బి.టి.వంగడాలను అనుమతించడం, మార్కెట్లపై ఆంక్షలను, సుంకాలను  రైతులు అనుకూలంగా మార్చడం లాంటి విప్లవాత్మక చర్యలు